

మిరుదొడ్డి : వడ్ల కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని చూపుతున్న రైతు రంగమైన పాపయ్య



వర్గల్ : వేలూర్‌లో భారీవర్షానికి తడిసిముద్దయిన వడ్లు



రాయపోల్‌లో బీఆర్ఎస్ కార్యకర్త శివ అంత్యక్రియల్లో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

# అకాల వర్షం.. తడిసిన ధాన్యం



గజ్వేల్ : రింగ్‌రోడ్డుపై అరబెట్టిన వడ్లు వర్షానికి కొట్టుకుపోయిన దృశ్యం

గజ్వేల్, మే 16: గజ్వేల్‌లో మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. వర్షానికి గజ్వేల్ రింగ్‌రోడ్డు వెంబడి ఆరబెట్టిర ధాన్యం తడిసిముద్దయ్యింది. భారీ వర్షానికి వడ్లు రోడ్డు వెంబడి కొట్టుకపోవడంతో రైతులు వాటిని ఒకదగ్గరకు చేర్చుతున్నారు. సిం గాటం, శ్రీగిరిపల్లి, అహ్మదీపూర్, బూరుగుపల్లి, దిలాల్‌పూర్, శేర్‌పల్లి గ్రామాలకు వెళ్లే మార్గల్లో రోడ్ల వెంబడి అరబెట్టిన వడ్లు తడిసిపోయాయి. ఈదురుగాలులకు చెట్ల కొమ్మలు విరిగిపడడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది.

**దుబ్బాకలో..**

దుబ్బాక, మే 16 : దుబ్బాకలో గురువారం సాయంత్రం భారీగా వర్షం కురిసింది. సుమారు గంటకు పైగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. స్థానిక మార్కెట్ యార్డులో విక్రయానికి తెచ్చిన ధాన్యం తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షంనీటిలో ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. మరికొంత ధాన్యం వర్షం నీటిలో కొట్టుకపోయింది. యార్డులో ధాన్యం కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

**మిరుదొడ్డిలో..**

మిరుదొడ్డి, మే 16 : ఉమ్మడి మిరుదొడ్డి మండల వ్యాప్తంగా గ్రామాల్లోని రైతులు ఆగ మాగం అయ్యారు. గురువారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి రైతులు ఆయా గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ఆర బెట్టిన వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయ్యింది.

**వర్గల్‌లో..**

వర్గల్,మే16: వర్గల్ మండలంలో కురిసిన వర్షానికి ధాన్యం తడిసి ముద్దయ్యింది. ఆరబెట్టిన ధాన్యం కాస్తా వర్షార్పణం కావడంతో రైతులు కంటతడి పెడుతున్నారు.



దుబ్బాక : దుబ్బాక మార్కెట్‌యార్డులో భారీగా చేరిన వర్షం నీరు



దుబ్బాక మార్కెట్‌యార్డులో వర్షానికి కొట్టుకుపోయిన ధాన్యం

## పరామర్శ

రాయపోల్, మే 16 : బీఆర్ఎస్ కార్యకర్తలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యకర్త బ్యాగరి శివ మృతి చెందాడు, బాధిత కుటుంబ సభ్యులను పరమర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయన వెంట రాయపోల్ జడ్పీటీసీ యాదగిరి, మండలాధ్యక్షుడు వెంకటేశ్వ శర్మ, యువజన నాయకులు ఇప్ప దయాకర్, మురళీగౌడ్, దయాకర్‌రెడ్డి, రాజు, బుజ్జి, విష్ణు తదితరులు ఉన్నారు.

## డెంగీ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్**



నంగునూరు : డెంగీపై అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న డీ ఎం హెచ్ ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్

నంగునూరు, మే 16 : డెంగ్యూ రైతు సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పనిచేస్తుందని డీఎం హెచ్ ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా నంగునూరు మండలం రాజగోపాల్ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కీటక జంట వ్యాధులపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించేలా చూడాలన్నారు. అనంతరం డెంగీ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రో గ్రామ్ అధికారులు డాక్టర్ విజయ రాణి, డాక్టర్లు శ్రీదేవి, రజిని, శ్రీకాంత్, ప్రవీణ్ నాయక్, అంజలి రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

**అవగాహన ర్యాలీ**

హుస్నాబాద్‌రూరల్, మే 16 : జాతీయ డెంగీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని మీర్జాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ నిఖిత, హెల్త్ సిబ్బంది సౌందర్య, సాంబ య్య, కనుకయ్య, ఎలగొండమ్మ, దినకర్, షాహిన్, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

**పరిశుభ్రతతో వ్యాధులు దూరం**

గజ్వేల్, మే 16: పరిశుభ్రతతో వ్యాధులను దూరం చేసుకోవచ్చని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్ సబ్ యూనిట్ వైద్యాధికారి బి. శ్రీనివాస్ అన్నారు. గురువారం జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భం గా దోమల వ్యాప్తిని అరికట్టాలని సూచిం చారు. సిబ్బంది వాసుదేవ్, శశి, దుర్గాబాయ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం



మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి

మద్దూరు (ధూళిమిట్ట), మే 16 : మద్దూరు మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన జిందం మల్లేశం కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. గురువారం మృతుడి కుటుంబాన్ని ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి పరామర్శించి, కుటుంబసభ్యులకు రూ. 20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట స్థానిక నేతలు ఉన్నారు.

### పాఠశాలకు విరాళం

గజ్వేల్, మే 16 : గజ్వేల్ పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలకు ప్రజ్ఞాపూర్ గ్రామానికి చెందిన కొల్లూరి శ్యామ్‌ప్రసాద్ కుమారుడు గౌతమ్‌కృష్ణ పుట్టిన రోజు సందర్భంగా పాఠశాలకు రూ.10,116ను విరాళంగా అందజేశారు. ఈ సంద ర్భంగా సిబ్బంది అభినందించారు.

### భారత రాజ్యాంగ పరిరక్షణకు ఐక్య ఉద్యమం

మిరుదొడ్డి, మే 16 : భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు ఐక్యఉద్యమం చేపట్టాలని మాలల జేఏసీ రాష్ట్ర చైర్మన్ చెరుకు రామచందర్ అన్నారు. గురువారం మిరుదొడ్డి మండలంలోని లింగుపల్లిలో దళిత సంఘాల నాయకులు డీబీఎఫ్ శంకర్‌లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ఎస్ అంబేద్కర్ అందించిన రాజ్యాగం ప్రకారం దేశంలోని అందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయాన్ని అందించి రాజ్యాంగాన్ని బీజేపీ ప్రభుత్వం మార్చాలని చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమామేశంలో దళిత సంఘాల నాయకలు శ్రీనివాస్, కృపాకర్, శ్రీనివాస్, బాల్‌నర్సు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





సిద్దిపేట పాత బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

# అబద్ధపు హామీలతో మోసం చేస్తున్న కాంగ్రెస్

- రైతులు పండించిన అన్ని రకాల వడ్లకు రూ.500ల బోనస్ ఇవ్వాలి
- మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్



హుస్నాబాద్‌లో జరిగిన నిరసన కార్యక్రమంలో నినాదాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్, మే 16 : ఎన్నికలకు ముందు అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకొని తీరా గెలిచాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నదని మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్ అన్నారు. గురువారం హుస్నాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో బీఆర్ఎస్ శ్రేణులు, రైతుల ఆధ్వర్యంలో నిరసన, ధర్నా నిర్వహించారు. జై తెలంగాణ, జై కేసీఆర్ నినాదాలు హోరెత్తాయి. ఈ సందర్భంగా సతీశ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల హామీలో అన్ని రకాల పంటలకు బోనస్ ఇస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి అనంతరం మాట మార్చి రైతుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే కుట్రలు చేస్తున్నాడని ఆరోపించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ ధుసూదన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వ ర్, నాయకులు తిరుపతిరెడ్డి, ఆకుల వెంకట్, మల్లికార్జున్‌రెడ్డి, భాగ్యరెడ్డి, బొజ్జ హరీశ్, సదానందం, బండి పుష్ప, నారాయణ, లక్ష్మణ్‌నాయక్, సతీశ్, శ్రీను, స్వరూప, రజని, రాజునాయక్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**సిద్దిపేటలో..**

సిద్దిపేట, మే16 : రైతు ప్రభుత్వం అని చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి రైతుల పట్ల కపట ప్రేమ నటిస్తున్నారని నిన్నటితో తేటతెల్లమైందని బీఆర్ఎస్ నాయకులు రాధాకృష్ణ శర్మ, నాగిరెడ్డి, మచ్చ వేణుగోపాల్ రెడ్డి, సోమి రెడ్డి అన్నారు. సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఎంపీపీలు కూర మణిక్యరెడ్డి, ఒగ్గు బాలకృష్ణ, చందర్ రావు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సంపత్‌రెడ్డి, ఎడ్ల సొమిరెడ్డి, జాప శ్రీకాంత్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, ఎల్లం, ఎల్లయ్య, సంతోశ్, శ్రీనివాస్, భాస్కర్, ఎల్లారెడ్డి, మోహన్‌రెడ్డి, యాదయ్య, సారయ్య నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటేనే బోగస్..

**బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్**



సమావేశంలో మాట్లాడుతున్న నూనె కుమార్‌యాదవ్

కొండపాక (కుకునూరుపల్లి), మే 16 : కాంగ్రెస్ అంటేనే బోగస్ అని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్ అన్నాడు. గురువారం కొండపాక మండలంలోని దుద్దెడలో ఆయన మాట్లాడుతూ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులు జీవితాలతో ఆటలు ఆడుకుంటుందన్నారు. వెంటనే వరి పండించిన ప్రతి రైతుకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వాలని లేకుంటే రైతుల పక్షాన ఉండి కాంగ్రెస్ నాయకులను ఎక్కడిక్కడే నిలదీస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్వీ గ్రామశాఖ అధ్యక్షుడు చిక్కుడు భానుప్రకాశ్, మాగ్ధూమ్, నేతలు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

గజ్వేల్, మే 16: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని జాలిగామ-అరేపల్లి గ్రామాల మధ్యన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. సీఐ సైదా తెలిపిన వివరాల ప్రకారం.. దౌల్తాబాద్‌కు చెందిన సంబరపు అరుణ్ కుమార్ (31) ఇద్దరు స్నేహితులతో కలిసి బుధవారం గజ్వేల్‌కు స్కూటీపై వెళ్లాడు. తిరిగి రాత్రి సమయంలో దౌల్తాబాద్‌కు వెళ్లుతుండగా జాలిగామ-అరేపల్లి గ్రామాల మధ్యన గ్యాస్ పైప్‌లైన్ కోసం పనులు జరుగుతుండగా, రోడ్డుపై ఎలాంటి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయకపోవడంతో స్టాపర్‌ను ఢీకొని అతను అక్కడికక్కడే మృతి చెందాడు. స్కూటీపై ఉన్న మరో ఇద్దరికి గాయాలు కాగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో గాంధీకి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## దాబాపై దాడి

సిద్దిపేటరూరల్, మే16 : సిద్దిపేట రూరల్ మండలంలోని చిన్నగుండవెల్లి గ్రామ శివారులోని ముత్తగారి బాల్‌నర్సాగౌడ్ నిర్వహిస్తున్న దాబాపై పోలీసులు గురువారం రాత్రి దాడి చేసి మద్యాన్ని పట్టుకున్నారు. దాబాలో అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తున్నారనే సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్, సిద్దిపేట రూరల్ పోలీసులు దాడి చేసి పది లీటర్ల బీరు బాటిళ్లు, విస్కీ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. సిద్దిపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సబ్ జైలును సందర్శించిన న్యాయమూర్తి

సిద్దిపేట టౌన్, మే 16 : జాతీయ న్యాయసేవాధికార సంస్థ సూచనల మేరకు సిద్దిపేట సబ్‌జైలును జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి రమాదేవి ఖైదీల వివరాలను సబ్ జైలర్ వికాస్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైలును ప్రత్యేకంగా ఖైదీలతో మాట్లాడారు. జైల్లో అందుతున్న వసతులపై ఆరాతీశారు. ఖైదీల సత్ప్రవర్తనతో గొప్ప పేరు తెచ్చుకోవాలని సూచించారు. సిబ్బంది బాలయ్య, శ్రీకర్‌రెడ్డి, వెంకటేశ్, సూర్యనారాయణమూర్తి, మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.



సబ్‌జైల్లో ఖైదీలతో మాట్లాడుతున్న న్యాయమూర్తి సాయి రమాదేవి

## పోలీస్‌స్టేషన్ ఎదుట ఆశ్విని కుటుంబీకుల ఆందోళన

- మా కూతురిది ఆత్మహత్య కాదు.. హత్య
- న్యాయం చేయాలని వేడుకోలు




పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న అశ్విని కుటుంబీకులు

సిద్దిపేట టౌన్, మే 16 : మా కూతురు తప్పిపోయిందని ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని.. దాని ఫలితంగా బిడ్డ శాశ్వతంగా దూరమైందని అశ్విని కుటుంబీకులు ఆరోపిస్తూ సిద్దిపేట టూటౌన్ పోలీస్‌స్టేషన్ ఎదుట గురువారం ఆందోళనకు దిగారు. బాధితలు వివరాల ప్రకారం..సిద్దిపేట శంకర్ నగర్‌కు చెందిన శ్రీనివాస్,రాజేశ్వరీల కూతురు అశ్విని పట్టణంలో ఓ కళాశాలలో డిగ్రీ చదువుతుందని అదే కళాశాలలో శ్రావణ్ అనే యువకుడు చదువుతున్నాడని చెప్పారు. కొంతకాలంగా అశ్విని ప్రేమిస్తున్నానని వేధింపులకు పాల్పడుతున్నాడన్నారు. ఈ క్రమంలో అశ్విని ఈనెల 13న సిద్దిపేటలో ఉంటున్న అమ్మమ్మ ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లింది. రాత్రి అయినా ఇంటికి తిరిగి రాక పోవడంతో తాము పోలీసులకు ఫిర్యాదు చేశామని, దీనికి కారణం శ్రావణ్ కుటుంబీకులే అని స్పష్టంగా వివరించామన్నారు. తీరా అశ్విని రంగానాయక సాగర్‌లో శవమైతేలిందని కన్నీరుమున్నీరయ్యారు. అశ్వినిది ఆత్మహత్య కాదని హత్యే అని .. పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి న్యాయం చేయాలని వేడుకున్నారు.

**ఫిర్యాదు అందిన వెంటనే స్పందించాం : సీఐ**

అశ్విని కుటుంబీకులు ఫిర్యాదు చేసిన వెంటనే కేసు నమోదు చేశామని సీఐ ఉపేందర్ తెలిపారు. అశ్వినిని వేధించిన శ్రావణ్ అదుపులోకి తీసుకున్నామని. తాము కేసు విషయంలో నిర్లక్ష్యం చేయలేదన్నారు.

## అంగడి కిష్టాపూర్ పాఠశాల సందర్శన



అంగడి కిష్టాపూర్ పాఠశాలలో విద్యార్థినినితో మాట్లాడుతున్న యూజీడీ అధికారులు

మర్కూక్, మే 16 : 5వ జాతీయ జల అవార్డు 2023 సంవత్సరానికి గానూ రాష్ట్రంలోని మర్కూక్ మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ఉత్తమ పాఠశాల ఎంపిక కోసం దరఖా స్తు చేసుకుంది. గురువారం నీటి నిల్వ, నీటి ఉపయోగం తయారు చేసిన డాక్యుమెంటరీని యూజీడీ డీఈ వెంకటేశ్వర్లు, వైజ్ఞానిక శాస్త్రవేత్త డాక్టర్ సుధీర్ కుమార్ పరిశీలకులు క్షుణంగా పరిశీలించారు. సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాలయలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. డీఈవో శ్రీనివాస్ రెడ్డి,అడిషనల్ డీఆర్డీవో బాలకృష్ణ, ఏపీడీ సతీశ్, ఎంఈవో ఎదయభాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాములుగౌడ్, రామకృష్ణరెడ్డి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో జాప్యం

**ప్రశ్నించిన రైతులపై నిర్వాహకుడి తిట్ల దండకం**

మద్దూరు(ధూళిమిట్ట), మే 16 : 20 రోజుల కింద తీసుకవచ్చిన ధాన్యానికి కాంటా పెట్టకపోవడమేమిటని ప్రశ్నించిన రైతులపై కొనుగోలు కేంద్రంలో పనిచేసే నిర్వాహకులు తిట్ల దండకం అందుకున్న సంఘటన ఉమ్మ డి మద్దూరు మండలంలోని అర్జున్‌పట్ల గ్రామంలో చోటు చేసుకుంది. బాధిత రైతు లు తెలిపిన వివరాల ప్రకారం.. అర్జున్‌పట్లలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి గ్రామానికి చెందిన సింగపాక పోచయ్య, అనుముల నర్సిరెడ్డి అనే రైతులు గత నెల 30న ధాన్యాన్ని తీసుకువచ్చారు. ధాన్యానికి కాంట పెట్టాలని పలుమార్లు నిర్వాహకులను కోరినప్పటికీ పట్టించుకోవడం లేదు. తమ ధాన్యానికి కాంటా పెట్టకుండా తర్వాత వచ్చిన రైతుల ధాన్యానికి కాంటా ఎలా పెడుతారని ప్రశ్నించిన తమను కొనుగోలు కేంద్రంలో పనిచేస్తున్న అనుముల వెంకటకృష్ణారెడ్డి అనే వ్యక్తి అధికారుల ముందే బండ బూతులు తిట్టినట్లు బాధిత రైతులు వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి సకాలంలో తమ ధాన్యానికి కాంట పెట్టకుండా దూషించిన నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు విజ్ఞప్తి చేశారు.

**ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది..**

మిరుదొడ్డి, మే 16 : రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి అన్నారు. మిరుదొడ్డి టౌన్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గురువారం సందర్శించి రైతులతో మాట్లాడారు. వర్షాలు కురస్తున్న రైతులకు టార్ఫలిన్ కవర్లు ఇవ్వడం లేదన్నారు. పైఅధికారులు స్పందించి రైతుల నుంచి ధాన్యాన్ని త్వరగా సేకరించాలని డిమాండ్ చేశారు. ఎంపీటీసీ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు సూకురి లింగం, కాస కిష్టయ్య, రైతులు ఉన్నారు.



మిరుదొడ్డిలో వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న తోట కమలాకర్‌రెడ్డి

## జనగామకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

చేర్యాల, మే 16 : వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సన్నాహక సమావేశం జనగామ జిల్లా కేంద్రంలోని ఉషోదయ ఫంక్షన్‌హాలులో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా చేర్యాల పట్టణం, చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాలకు చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, పట్టభద్రులు సన్నాహక సమావేశానికి వాహనాల్లో తరలి వెళ్లారు. తరలిన వారిలో నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు ఉన్నారు.